క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ



కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు

నల్లగొండ టూటౌన్: కలెక్టర్ నారాయణరెడ్డిని మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఎస్‌ఈ కందుకూరి వెంకటేశ్వర్లు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు. చేపడుతున్న అభివృద్ధి పనులు, అమృత్‌స్కీం తదితర వాటిని ఆయనకు వివరించారు.

ఏఈఈ ఉద్యోగానికి ఎంపిక



ముక్కెర బాలరాజు

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన రైతు బిడ్డ ముక్కెర బాలరాజు ఈనెల 14న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన ఫలితాల్లో హాల్ టికెట్ నంబర్ 2120600873 ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. విద్యార్థి 1నుంచి4వ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, 5 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ సర్వేల్ గురుకుల పాఠశాలలో, ఇంటర్ నల్లగొండ గీతాంజలి జూనియర్ కాలేజీ, బీటెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) సంగారెడ్డిలోని కాలేజీ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో పూర్తిచేశాడు. చిన్న వయస్సులోనే ఉద్యోగం పొందటం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

నిందితుడిని శిక్షించాలి

చండూరు : పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై పాశవికంగా అత్యాచారం జరిపి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధిత చిన్నారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

డప్పు కళాకారులకు బూట్లు అందజేత



డప్పు కళాకారులకు బూట్లు అందజేస్తున్న వినోదమ్మ,తిరుమల్ రెడ్డి కుటుంబ సభ్యులు

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అంబేడ్కర్ డప్పు కళాకారుల బృదానికి ఆ గ్రామానికి చెందిన మాదిరెడ్డి వినోదమ్మ, తిరుమల్ రెడ్డిల జ్ఞాపకార్థం ఆదివారం ఉచితంగా బూట్లు అందజేశారు. వినోదమ్మ వర్ధంతి సందర్భంగా పలువురికి అన్నదానం చేసి అనంతరం ఆ దంపతుల కుటుంబ సభ్యులు మాదిరెడ్డి రమేష్ రెడ్డి, రేణుక రెడ్డి బూట్లను అందజేసి రానున్న రోజుల్లో తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంగా పదోన్నతి



లింగయ్యను సన్మానిస్తున్న తపస్ నాయకులు

నల్లగొండ టౌన్ : త్రిపురారం మండలం ఎంపీయూపీఎస్ రూప్లతండాకు చెందిన స్కూల్ అసిస్టెంట్ కొండా లింగయ్య సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని జాన్‌పహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌కు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఆదివారం తపస్ జిల్లా శాఖ కార్యాలయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బంటు జనార్దన్, నక్క నాగరాజు, లతాకుమారి ,మల్లికార్జున్, గుర్రం ప్రభాకర్ రెడ్డి ,సురేష్ ,రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన ఔరవాణి గ్రామస్తులు



ఎంపీతో కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి: భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని నార్కట్‌పల్లి మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగోటి శేఖర్, ముక్కముల నాగరాజు, సింగం నరసింహ, ముప్పిడి రవి తదితరులు ఉన్నారు.

కాల్వలు ఇలా.. నీరు పారేదెలా?

- అధ్వానంగా శాలిగౌరారం ప్రాజెక్టు ప్రధాన కాల్వలు
- కంపచెట్లు, చెత్తాచెదారంతో ఆనవాళ్లు కోల్పోయిన కుడి, ఎడమ కాల్వలు
- ఆందోళనలో ఆయకట్టు అన్నదాతలు



అధ్వానంగా శాలిగౌరారం ప్రాజెక్టు కుడికాల్వ

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాల్వలు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయి అధ్వానంగా మారాయి. ప్రాజెక్టునుంచి రెండు దశాబ్దాలుగా ఆయకట్టుకు రెండు పంటలకు సాగునీరందుతున్నా ప్రధాన కాల్వలు దెబ్బతినడం, ప్రధాన కాలువలపై ఉన్న పంటకాల్వల తూములు, షట్టర్లు పూర్తిగా ధ్వంసం కావడంతో సాగునీరు ప్రధాన కాల్వల ద్వారానే అధికంగా వృథా జరుగుతుంది. దీంతో ఆయకట్టు చివరికి సాగునీరందడం కష్టంగా మారుతుంది. దీంతో రెండు దశాబ్దాలుగా ఆయకట్టు చివరి భూముల రైతులు సాగునీటి కోసం నానా అవస్థలను ఎదుర్కోక తప్పడంలేదు.

ప్రాజెక్టు నిండుకుండలా మారినా..

శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండలా మారినా ఆయకట్టు చివరి రైతులకు ప్రాజెక్టు సాగునీరు అందని ద్రాక్షగానే మారుతుంది. దీనికి తోడు ప్రధాన కాల్వలవెంట అక్రమంగా విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి ఎగువ ప్రాంతానికి నీటిని తరలించడం. దీంతో ప్రధాన కాల్వల మొదటి భాగంలోనే సాగునీటి కోసం రైతులు అడ్డుకట్టలు వేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధాన కాల్వల మొదటి భాగంలోనే ఈ పరిస్థితి ఉందంటే ఇక ఆయకట్టు చివరి భూముల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించవచ్చు. ఈక్రమంలో ఆయకట్టు రైతుల మధ్య సాగునీటి తగాదాలు కూడా కోకొల్లలుగా జరిగిన సంఘటనలు లేకపోలేదు.

కాల్వల పొడవు 12కిలోమీటర్లు.. సాగునీరందేది 6 కిలోమీటర్లు..

శాలిగౌరారం ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పొడవు 12 కిలోమీటర్లు. అందులో కుడి కాల్వ పొడవు 6.5 కిలోమీటర్లు, ఎడమ కాల్వ పొడవు 5.5 కిలోమీటర్లు. దశాబ్దాల కాలంగా ప్రధాన కాల్వలు అభివృద్ధికి నోచక ధ్వంసం కావడం వల్ల ప్రస్తుతం ఒక్కో కాల్వ ద్వారా గరిష్ఠంగా 3కిలో మీటర్ల పొడవు సాగునీరు ప్రవహించని పరిస్థితి. కుడికాల్వ మండలంలోని అడ్లూరు గ్రామ శివారుల భూముల వరకు ఉండగా ఎడమ కాల్వ అంబారిపేట శివారు భూముల వరకు ఉంది. కానీ ఆయా గ్రామాల శివారు భూములకు నీరందడం లేదు.

1,200 ఎకరాల విస్తీర్ణం..

శాలిగౌరారం ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటిసామర్థ్యంతో 5వేల ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 16.5 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. ప్రాజెక్టు పరిధిలో శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, రామగిరి, శాలిలింగోటం, అంబారిపేట, గురుజాల, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాల్లోని 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది.

సీసీ లైనింగ్‌తో ఆధునీకరించాలి



శాలిగౌరారం ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాలువలను పూర్తిస్థాంలలో ఆధునీకరణ పద్ధతుల్లో అభివృద్ధి పరచాలి. అందుకోసం ఒక్కో కాల్వను 4 కిలోమీటర్ల పొడవు సీసీలైనింగ్‌తో అభివృద్ధి చేయాలి. ప్రాజెక్టు ప్రధాన కాల్వల అభివృద్ధి గురించి ఇప్పటికే అనేకసార్లు నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయాం.

– చామల వెంకటరమణారెడ్డి, రైతు, రామగిరి

పూడికతీత పనులు చేపట్టాలి



శాలిగౌరారం ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాలువలలో పూడికతీత పనులు చేపట్టాలి. ప్రతీ సంవత్సరం రెండు పంటకాలాల్లో రైతులే ప్రధాన కాల్వలో పూడికతీత, కంపచెట్ల తొలగింపును చేపడుతున్నారు. ఆయా గ్రామాల సైడ్ డ్రెయినేజీలను సాగునీటి కాల్వలోకి వదిలిపెట్టడంతో పూడికతీతను కూలీలు చేపట్టలేకపోతున్నారు.

– గుజిలాల్ శేఖర్‌బాబు, రైతు, శాలిగౌరారం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో..



శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే రాచకాల్వతో పాటు కుడి, ఎడమ కాల్వల అభివృద్ధికి రూ.40 లక్షలు నిధులు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ప్రాజెక్టు అభివృద్ధి పనులు చేపట్టడంతో కాల్వల పనులు జరుగలేదు. సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసి తదుపరి కార్యాచరణ చేపడతాం. – సత్యనారాయణ, ఇరిగేషన్ డీఈఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి



త్రిపుర ఇన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్ : నాణ్యమైన సేవలు అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మించిన త్రిపుర ఇన్ లాడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో సేవలందించేందుకు ఆధునిక హంగులతో త్రిపుర ఇన్‌ను నిర్మించిన నిర్వాహకులు వేనేపల్లి లక్ష్మణ్‌రావు, గోన విష్ణువర్ధన్‌రావులను అభినందించారు. త్రిపుర ఇన్ నిర్వాహకులు మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి జిల్లాకు వచ్చే వ్యాపారులు, రాజకీయ ప్రముఖులు, వీఐపీలు, అధికారులు, ప్రజలు బస చేసేందుకు విలాసవంతమైన సౌకర్యాలతో ఎగ్జిక్యూటివ్ రూమ్స్, డీలక్స్, డీలక్స్ ప్లస్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో వేనేపల్లి చందర్‌రావు, ఎంఎల్‌సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, గుమ్మలమోహన్‌రెడ్డి, బండారు ప్రసాద్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్,బోయినపల్లి జగన్‌మోహన్‌రావు, రావిరాల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వెంకట్‌రెడ్డి, పాండు రంగారావు, వేనేపల్లి సాత్విక్‌రావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల ప్రత్యేక పూజలు



కనగల్ : పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్: మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుకా అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారి కల్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బొనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నల్లబోతు యాదగిరి, మాజీ సర్పంచ్ అంజమ్మరామచంద్రు, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, మహిళా ప్రెసిడెంట్ రేణుక, యాదగిరి, అశోక్, నర్సింహగౌడ్, తదితరులు ఉన్నారు. ఉత్సవాల్లో భాగంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ వార్షికోత్సవం

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ప్రారంభమైంది. తొలి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, హోమాలు, దీపారాధన వంటి కార్యక్రమాలను ఆలయ పూజరి వావిలాల నాగఫణి శర్మ త్రినేత్ర నాగంజేనయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కృషి



పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న బీరప్ప

మునుగోడు: గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మందుల బీరప్ప అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 3.80లక్షలు మంజూరు చేయగా పైప్‌లైను పనులు ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గ్రామాల్లో ఎలాంటి సమస్యని విన్నవించినా వెంటనే స్పందించి అవసరమైన నిధులు అందిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మిర్యాల లక్ష్మమ్మబీరప్ప, ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వల్లూరి పద్మలింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, మునుగోటి దయాకర్, మాలిగ లింగయ్య, యాదగిరిరెడ్డి, అంజయ్య, రామలింగం పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థికి నగదు ప్రోత్సాహకం



నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ

కేతేపల్లి : మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన పేద విద్యార్థి రాచకొండ రేణుశ్రీ ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో 984 మార్కులు సాధించింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ జటంగి లక్ష్మీవెంకటనర్సయ్య పైచదువుల నిమిత్తం రూ.5 వేలను ఆదివారం గుడివాడలో విద్యార్థికి అందజేసి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థి ఉన్నత చదువులకు సహకారం అందేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్‌కే నఫీస్‌లతీఫ్, కోనేటి ఎల్లయ్య, ఆర్ లింగయ్య, గాజుల ప్రభాకర్, జటంగి వీరస్వామి, జటంగి సైదులు, వీరబోయిన వీరస్వామి, ఎర్రయ్య, నాగభూషణం, శ్రీను, సతీష్, రవి, గోపి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన పాల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆదివారం మృతురాలి కుమారులు యాదయ్య, నర్సింహ, చంద్రయ్యలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బోడ స్వామి పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి ఆయన ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బోడ శ్రీనివాస్, పోకల దామోదర్, సూరయ్య, బొలుగూరి యాదయ్య, కారింగ్ మహేష్, పాల రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

వెంబాయిలో..

మండలంలోని వెంబాయి గ్రామానికి చెందిన ఎస్‌కె.ఇబ్రహీం ఇటీవల మృతిచెందాడు. దీంతో చిట్యాల–మునుగోడు ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల ఆర్థికసాయాన్ని ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ అధ్యక్షుడు చిరగోని నర్సింహ, ఉపాధ్యక్షుడు బత్తుల నర్సింహ, కోశాధికారి బత్తుల జనార్దన్, ప్రధానకార్యదర్శి దొడ్డి శ్యామ్, సభ్యులు బత్తుల వెంకన్న, ఇంద్రాల రాము, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కలుసుకున్న పూర్వ విద్యార్థులు, చిత్రంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ కళ్యాణచక్రవర్తి

నల్లగొండ: మునుగోడు జెడ్పీ హైస్కూల్ 1993–94 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నల్లగొండ పట్టణంలోని జీఎల్‌ఎన్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇదే స్కూల్‌లో చదివిన తమ పూర్వ విద్యార్థి ప్రస్తుత ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ కళ్యాణచక్రవర్తిని, పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిర్యాల స్వామి, గోలి రవికుమార్, కే శివకోటి, అద్దంకి మురళి, వెంకట్ వేముల, మానే శోభన్ బాబు, సల్వాది నరసింహ, టి. రాములు, కే యాదగిరి, కోడి రాములు, గణేష్, దర్శనం యాదయ్య, వెంకటాచారి, వెంకట దాసు, బొల్లం వెంకన్న, పోగుల దేవేందర్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, షాహీన్ సుల్తానా, అనురాధ, సత్తెమ్మ, లక్ష్మి, పద్మ, ధనలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు జెడ్పీ ఉన్నత పాఠశాల 1997–98ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని సంతోషాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



శాలిగౌరారం : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



నీటిని విడుదల చేస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం ప్రాజెక్టు కుడికాల్వ ద్వారా వానాకాలం పంటకు ఆదివారం వారు సాగునీటి విడుదల చేసి మాట్లాడారు. ప్రాజెక్టు ద్వారా మండలంలోని తొమ్మిది గ్రామాల్లో సుమారు 5 వేల ఎకరాలకు సాగునీరందడం గొప్ప విషయమన్నారు. ప్రాజెక్టు అభివృద్ధి పనులపై రాష్ట్ర నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్‌తో ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీగా గెలుపొంది మండల కేంద్రానికి మొదటిసారి రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు స్థానిక అంబేద్కర్ చౌరస్తావద్ద ఘన స్వాగతం పలికారు. మొదటగా ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర రణీల, ఎంపీటీసీలు జోగు సైదమ్మ, నోముల జనార్దన్, నక్క శంకరమ్మ, ఎంపీడీఓ లక్ష్మయ్య, నీటి పారుదలశాఖ ఈఈ విజయ్‌కుమార్, డీఈఈ సత్యనారాయణ, ఏఈలు అమర్, రాములు, ఆర్‌ఐ నవీన్‌కుమార్, కందాల సమరంరెడ్డి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని జలాభిషేకం



గ్రామంలోని బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు: విత్తనాలు నాటే సీజన్ పూర్తికావస్తున్న వర్షాలు కురవకపోవడంతో మునుగోడు మండలంలోని కిష్టాపురం ప్రజలు ఆదివారం ఆ గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేశారు. గ్రామంలోని మహిళలు అంతా సామూహికంగా బిందెలతో నీళ్లు ఎత్తుకెళ్లి గ్రామంలోని బొడ్రాయి, ముత్యాలమ్మ, మైసమ్మతో పాటు ఇతర దేవతలకు జలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని కోరుతూ పాటలు పాడారు. అనంతరం దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రాధరమేష్, ఎంపీటీసీ బీమనపల్లి సైదులు, బోయ సురేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు మైనార్టీ ఉద్యోగుల సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కలెక్టర్‌గా బాధ్యతలు నారాయణరెడ్డిని ఆదివారం మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో షేక్ చాంద్‌పాషా, ఎం.ఎ.గఫూర్, ఎం.డి. షాహీన్‌తయ్యాబ్, వహీద్, ఎం.డి.హబీబ్ మహ్మద్, హుస్సా మేద్దీన్, బియాబాని, బషారత్ అలీ పాల్గొన్నారు.

• మంత్రికి వినతి



నల్లగొండలోని శివాజీనగర్ గార్డెన్ వద్ద మంత్రికి విన్నవిస్తున్న రింగ్‌రోడ్డులో భూములు కోల్పోతున్న బాధితులు



నల్లగొండలో వినతిపత్రాలు చూపుతున్న రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న బాధితులు

వాసవీ క్లబ్ సేవలు విస్తృతం



వాటర్ ట్యాంకును బహూకరిస్తున్న ప్రతినిధులు

నకిరేకల్ : వాసవీ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు నకిరేకల్‌లోని వాసవీ, వనితా, కపుల్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. వీధి వ్యాపారులకు గొడుగులను, విద్యార్థులకు స్టేషనరీ కిట్లను, ట్రాఫిక్ పోలీసులకు మాస్కులను, ,వాసవీ మాత ఆలయానికి వాటర్ ట్యాంకు, ట్యూబ్ లైట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆ క్లబ్ గోల్డెన్ స్టార్ గంటిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, ప్రతినిధులు ఉప్పల వెంకటరమణ, దేవరశెట్టి సత్యనారయణ, శివకోటి అంజనేయులు, గుండా గోపికల్యాణి, గుండా నరేంద్రాకరుణా, ఉప్పల శివ కృష్ణ, వాడకట్టు రాధిక, వీరవెల్లి రఘునాథ్, రాగ కవితా, గుడిపాటి రవి, కందగట్ల భవాని, సంతోష్, సత్యనారయణ, కిష్టయ్య పాల్గొన్నారు.

బొంగోనిచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

చిట్యాల: మండలంలోని బొంగోని చెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఆ గ్రామశాఖ అధ్యక్షుడిగా కందాటి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా సురుగురు కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కట్ట అజయ్, ప్రధానకార్యదర్శిగా బండారు శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా సామ ప్రవీణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గండమల భిక్షపతి, కొలను బుచ్చిరెడ్డి, సామిడి ప్రవీణ్‌రెడ్డి, కందాటి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామ మాజీ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, సామిడి సాయికృష్ణారెడ్డి, తీగల శ్రీధర్‌రెడ్డి, సామిడి యాదిరెడ్డి, పాటి అశోక్‌రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి నగదు సాయం

కనగల్: మండల పరిధిలోని చెట్లచెన్నారం గ్రామానికి చెందిన చిన్నపాక పరుశరాములు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. పరుశరాములుకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. దీంతో అతని స్నేహితులు అయిన చినమాదారం ఉన్నత పాఠశాల 1992–93బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.30వేల నగదు సాయాన్ని ఆదివారం గ్రామంలో మృతుడి భార్య కళమ్మకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో ఏమైన సహాయం అందజేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాదారం ఎంపీటీసీ మల్లికంటి రాజు, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిండి ఆదిరెడ్డి, గోగు నర్సింహారెడ్డి, ఎడ్ల నర్సింహయాదవ్, బొడ్డుపల్లి రాంబాబు, బొప్పిడి వెంకటరామణరెడ్డి, వట్టికోటి నర్సింహ, అవురేశి ముత్తయ్య, కోమటిరెడ్డి భూపాల్‌రెడ్డి, ఈగల వెంకట్‌రెడ్డి, యాపాల వెంకటిరెడ్డి, పల్లా జానకిరాములు, మాలె సుదర్శన్‌రెడ్డి, కాటిపల్లి శేఖర్ ఉన్నారు.



నగదు సాయాన్ని అందజేస్తున్న విద్యార్థులు